# జోగుళాంబ ఆలయంలో భక్తుల రద్దీ

- స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- భక్తిశ్రద్ధలతో చండీ హోమం
- రేపటి నుంచి ధనుర్మాస పూజలు

: ఆలయ చైర్మన్ కృష్ణయ్యనాయుడు


బాలబ్రహ్మేంద్రస్వామి దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

అలంపూర్, డిసెంబర్ 15: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు జోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారు, స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి యాగశాలలో చండీ హోమం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్యనాయుడు, ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు.


ప్రత్యేక అలంకరణలో కాళికాదేవి అమ్మవారు

### పూజల్లో స్వల్ప మార్పు

ధనుర్మాస పూజలను పురస్కరించుకొని 17వ తేదీ నుంచి వచ్చే నెల 15వరకు ఆలయ పూజా కార్యక్రమ వేళల్లో స్వల్ప మార్పు చేయనున్నట్టు వారు తెలిపారు. ఆదివారం నుంచి జోగుళాంబ ఆలయంలో మహా మంగళహారతి ఉదయం 6:30 గంటలకు బదులు 5:30 గంటలకు, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో మహా మంగళహారతి 6గంటలకు బదులుగా 5:45 గంటలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో స్వల్ప మార్పును భక్తులు గమనించాలని తెలిపారు.

### కాళికాదేవికి విశేష పూజలు

అయిజ, డిసెంబర్ 15 : పట్టణంలోని తూంకుంట రహదారిలో కొలువు దీరిన కాళికాదేవికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాయి సాకేత్‌రెడ్డి

గద్వాల అర్బన్, డిసెంబర్ 15 : గద్వాల మండలం వీరాపురం గ్రామానికి చెందిన మాస్టర్ ప్రవీణ్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.20వేల చెక్కును శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి అందజేశాడు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మజీద్, కౌన్సిలర్ నాగిరెడ్డి, నాయకులు వీరాపురం వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఆనంద్

గద్వాల అర్బన్, డిసెంబర్ 15 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై ఆనంద్ అన్నారు. శుక్రవారం గద్వాల మండలం కొండపల్లి గ్రామంలో షీ టీం, పోలీస్ కళా బృందం సభ్యులు పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతో జరిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహలు, మూఢనమ్మకాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. డయల్ 100 ప్రాముఖ్యత, బాధిత మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి, పోలీస్ చట్టాలు, సీఈఐఆర్ వినియోగంపై గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రాధమ్మ, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల పరిశీలన


తనగల గ్రామంలో నర్సరీని పరిశీలన చేస్తున్న ఎంపీడీవో రవీంద్ర

వడ్డేపల్లి, డిసెంబర్ 15 : మండలంలోని తనగల గ్రామంలోని నర్సరీలను ఎంపీడీవో రవీంద్ర శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కలకు నీరు అందుతుందా లేదా అని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పది గ్రామ పంచాయతీలకు గానూ ఒక్కో గ్రామ పంచాయతీకి పదివేల మొక్కలు నాటాలని టార్గెట్ ఇచ్చామని తెలిపారు. నర్సరీల్లో గుల్మొర, చింత, మునగ తదితర మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీవో తిరుపతన్న, పంచాయతీ కార్యదర్శి మోహన్, వన సేవకుడు ఉన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

మానవపాడు , డిసెంబర్ 15: మండలంలోని కొర్విపాడు గ్రామంలో ఎస్బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. శిబిరంలో డాక్టర్ విద్యా సాగర్ ఆధ్వర్యంలో 200 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అవ సరమైన వారికి మందులు అంద జేసినట్లు కో ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎస్బీఐ ఫౌండేషన్ సభ్యులు సంజీవని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గద్వాల అర్బన్, డిసెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని నదీఅగ్రహారం సమీపంలో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు, విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలను తొలగిస్తుండడం వల్ల శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏడీఈ రమేశ్ బాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని వీరాపురం, జమ్మిచేడు, బీరెల్లి, పూడూరు, బీచుపల్లి తదితర సబ్‌స్టేషన్లకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు.

## దుకాణాల కేటాయింపు కోసం 19న డ్రా

గట్టు, డిసెంబర్ 15 : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల గ్రామ పంచాయతీ దుకాణాలు అద్దెకు ఇచేందుకు ఈనెల 19న డ్రా నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి జగన్నాథరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు చిన్న దుకాణానికి రూ.40వేలు, పెద్ద దుకాణాలకు రూ.50వేలు డిపాజిట్‌తో పాటు ప్రవేశ రుసుము రూ.5వేలు చెల్లించాలన్నారు. ప్రవేశ రుసు ము, డిపాజిట్ అమౌంట్ గట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరున డీడీ తీసి ఈనెల 18వ తేదీలోపు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

## కార్గోలో మిగిలిన వస్తువులకు వేలం

గద్వాలటౌన్, డిసెంబర్ 15: గద్వాల ఆదోని కార్గో పార్శిల్, కొరియర్‌లో మిగిలిపోయిన వస్తువులు బైక్ స్పేర్ పార్ట్స్, ఫర్టిలైజర్, బుక్స్, పోస్టర్లు, మెడికల్ బాక్సులను ఈ నెల 20న వేలం వేయనున్నట్లు డీఎంఈ పృథ్వీరాజ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు. వివరాలకు 96766 40066 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## వెసెక్టమీపై అపోహలొద్దు

అలంపూర్, డిసెంబర్ 15: కుటుంబ నియంత్రణ కోసం పురుషులకు నిర్వహించే వెసెక్టమీపై అపోహలకు తావులేదని మండల వైద్యాధికారిణి ప్రసూణారాణీ అన్నారు. శుక్రవారం మండలంలోని క్యాతూరు ఆరోగ్యకేంద్రంలో ఆమె మాట్లాడుతూ గురువారం వెసెక్టమీపై ఆశ కార్యాకర్తలు, ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబ నియంత్రణలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పురుషులు వెసెక్టమీ చేయించుకోవడం వల్ల బలం తగ్గుతుందని, ఇతరత్రా బరువు పనులు చేయలేక పోతారనే అనుమానాలొదన్నారు. వెసెక్టమీ చేయించుకున్నా అన్ని బలమైన పనులు చేసుకోవచ్చని, దాంపత్య జీవితంలో ఇబ్బందులు ఉండవన్నారు. ఆశలు ,ఏఎన్ఎంలు గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యుల సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించనున్నన్నట్లు తెలిపారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Nizalapur Village కి చెందిన Oggula Mallaiah @ Mallesh S/o Lakshmaiah, aged 39 years, Occ: Centering work, R/o Nizalapur Village, Addakal Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Oggula Lalitha W/o Mallesh @ Oggula Mallaiah, aged 34 years, Occ: House wife, R/o H.No.1-7-68/1, Monappagutta, Mahabubnagar Dist., Co-**Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house open plot No.22 an extent of 89.31 Sq. yards, in Sy.No.994, situated within the limits of Mahabubnagar. **Bounded by: East:** 3.6 ft. sheri, **West:** Plot No.21, **North:** Plot No.12, **South:** 20 ft. Road

**K. CHANDRA MOULI,** B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

### బహిరంగ ప్రకటన

తేది:14-12-2023,

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా శ్రీమతి బేరి సువర్ణ భర్త బేరి సత్తయ్య, ఖానాపూర్ గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వారు ఈ క్రింద కనబరిచిన ఆస్తిని తాకట్టుపెట్టి గృహ ఋణం తీసుకోనుటకై మా క్లైంట్ K.B.S. జడ్చర్ల శాఖను సంప్రదించినారు. సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజులను పరిశీలించగా సదరు ఆస్తికి సంబంధించిన రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 856/2002 మరియు 1881/1989 లేనందున, విచారించగా, శ్రీమతి బేరి సువర్ణ మరియు భర్త బేరి సత్తయ్య మోటార్ సైకిల్ పై 20-10-2023 నాడు సదరు దస్తావేజులతో ఇంటి నుంచి ఖానాపూర్ వెళ్ళుచుండగా సిగ్నల్ గడ్డ ఏరియాలో పడిపోయినట్టుగా గుర్తించి ఎంత వెతికినా దొరకలేదు. ఇట్టి విషయమై 01-11-2023 నాడు జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు. పోలీస్ వారికి కూడా సదరు డాక్యుమెంట్స్ దొరుకనందున, " డాక్యుమెంట్ మిస్సింగ్ సర్టిఫికేట్ 11-11-2023 నాడు జారి చేసినారు. కావున ఇట్టి దస్తావేజులు ఎవరికైన లభించినచో ఈ క్రింది చిరునామాలో ఇవ్వగలరు. బ్యాంకు వారు సదరు ఆస్తి యొక్క సర్టిఫైడ్ కాపీలు పొంది శ్రీమతి బేరి సువర్ణ భర్త బేరి సత్తయ్య గారికి గృహ ఋణము మంజూరు చేయదలుచుకొన్నారు. అట్టి ఋణ మంజూరీ విషయంలో ఎవరికైన వ్యక్తులకుగాని, సంస్థలకు గాని, ఇతర బ్యాంకులకు గాని ఆక్షేపణలు, హక్కులు అభ్యంతరములు ఉన్నచో సంబంధిత నిజ ధ్రువ పత్రములతో ఈ క్రింద కనబరిచిన చిరునామాలో ఈ ప్రకటన వెలుబడిన తేది నుండి 7 దినములలో సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికిని ఎట్టి అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు లేవని భావించి బ్యాంకు వారు ఋణ మంజూరి ప్రక్రియను సాగించెదరు. తదుపరి వచ్చు ఎట్టి ఆక్షేపణలు అభ్యంతరాలు, చెల్లనేరవు.

**ఆస్తి షెడ్యులు :** సర్వే నెంబర్ 1/1, B-16, లో గల ప్లాట్ నెంబర్ 3, విస్తీర్ణము: 135.00 చ.గ., 113.40 చ.మీ., బాదేపల్లి గ్రామ శివారు, జడ్చర్ల మునిసిపాలిటీ, మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో గలది. **ఇందుకు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెంబర్ 10, **పశ్చిమం:** రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ 4, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 2.

**V.NARASIMHA RAO** Advocate, H.No.1-4-195, Bayammathota, Mahabubnagar. Cell:8309645072/9441487699

### నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**EMI PLOTS**
★ EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314392

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794